క్లుప్తంగా

కొత్తూరు షాపింగ్ కాంప్లెక్స్‌కు వేలం

రాయపర్తి: మండలంలోని కొత్తూరు గ్రామపంచాయతీలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌కు గురువారం వేలంపాట నిర్వహించారు. సర్పంచ్ కందికట్ల స్వామి, పంచాయతీ కార్యదర్శి ఎండీ అస్మా నేతృత్వంలో నిర్వహించిన వేలంపాటలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు రూములకు రూ.1,66,600 వేలం నిర్వహించి దక్కించుకున్నారు. ఒకటవ రూంకు రూ.54,300, రెండో రూంకు రూ.55,100లతో వడ్డె సమ్మయ్య దక్కించుకున్నాడు. మూడో రూంను రూ.57,200లకు గాను బత్తుల రత్నం పాటపాడి దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అలంగీర్ మజీద్ నూతన కమిటీ ఎన్నిక

రాయపర్తి: మండలకేంద్రంలోని కొత్త రాయపర్తి అలంగీర్ మజీద్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ సాధిక్, ఉపాధ్యక్షులుగా మహ్మద్ అబ్దుల్ రహీం, మహ్మద్ ఖలీల్ అహ్మద్, ప్రధానకార్యదర్శిగా ఎండీ ఖాసీంఅలీ, కోశాధికారిగా ఎండీ రియాజ్, కార్యవర్గ సభ్యులుగా ఎండీ సుజాయత్ అలీ, ఎండీ హుస్సేన్‌అలీ, మహ్మద్ అబ్దుల్ ముజీబ్, మహ్మద్ అస్గర్‌అలీ, పెద్దమైనోద్దీన్, ముఖ్య సలహాదారులుగా మహ్మద్ హుర్మత్‌ఖాన్, మోమిన్‌అలీ తదితరులను ఎన్నుకున్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

వర్ధన్నపేట: వర్ధన్నపేట పట్టణంలో నూతనంగా రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాల పునరుద్ధరణకు నేడు (శుక్రవారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ ప్రశాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలన్నారు.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

పర్వతగిరి: మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని మహిళా సంఘాల సభ్యులు కోరారు. ఈ మేరకు గురువారం మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సహకారంతో వీఓ బిల్డింగ్ నిర్మించినందుకు మహిళా సంఘాల సభ్యులు సర్పంచ్‌ను శాలువాతో సత్కరించారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త



రాయపర్తి: సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని మండలంలోని సన్నూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి శ్రీదేవి సూచించారు. గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయుష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, కళ్ల కలక వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం రావుల భాస్కర్‌రావు, ఆయుష్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు రోజారాణి, వీరభద్రశర్మ, గాదె ప్రవీణ్‌రెడ్డి, కోల దేవేందర్, సునిత, మమత, రోహిణి, స్వర్ణ, శోభ, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

చెన్నారావుపేట: 15 సంవత్సరాల నుంచి సమగ్ర శిక్షా అభియాన్ విద్యాశాఖలో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎస్‌ఎస్‌ఏ జాక్ అధ్యక్షుడు మంద అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించి ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంపత్, బాలు, యాదగిరి, స్వప్న, శిల్ప, హేమలత, రాజేష్, శ్రీనివాస్, ఇందిరా, రాములు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని పదో వార్డుకు చెందిన చల్ల కర్ణాకర్ గురువారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్‌ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కర్ణాకర్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు సాంబయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, తుమ్మలపల్లి సందీప్, జూలపల్లి రాజేశ్వర్‌రావు, గాజుల రమేష్, నాడెం నగేష్, వడ్డే కుమారస్వామి, కొల్లూరి మధుకర్, మోటం రవికుమార్, నాంపల్లి వెంకటేశ్వర్లు, గొర్రె నవీన్, తదితరులు పాల్గొన్నారు.

రూ.మూడు లక్షలు వద్దు..
‘డబుల్’ ఇళ్లు ముద్దు

● బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

దుగ్గొండి: ప్రభుత్వం గృహలక్ష్మి పథకం వద్దని, డబుల్ బెడ్ రూం ఇళ్లు ముద్దని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, నల్లబెల్లి సుదర్శన్, మోకిడె ప్రభాకర్, పెంచాల సతీష్, నల్ల రవీందర్, అంబరగొండ రాజేశ్వర్‌రావు, కొలగాని రవి, కొట్టూరి రమేష్, దేవేందర్, రాజేందర్, నిరంజన్ రెడ్డి, సూరయ్య, రాజమౌళి పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట: గృహలక్ష్మి పేరుతో ఇచ్చే రూ. 3 లక్షలు వద్దని అర్హులందరికి డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని మండల కన్వీనర్ శేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఫణికుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ ధర్నాలో పోతరాజు రాజు, కీసరి సాంబరాజు, అమృనాయక్, బానోతు వీరమ్మ, శ్రీను, శ్యామ్, నవీన్ ఉన్నారు.

నెక్కొండలో..

నెక్కొండ: పేదలకు ఇస్తామన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల హామీ గాలికి వదిలేసి, గృహలక్ష్మి పథకంతో ప్రభుత్వం ప్రజలను మళ్లీ మోసం చేస్తుందని బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ ఆరోపించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబాల రాంగోపాల్, సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, కక్కెర్ల అనిల్‌కుమార్, వడ్డె సురేష్, కాసు మల్లికార్జున్‌రెడ్డి, పులి ప్రసాద్, గోపగాని శ్రీకాంత్, దయ్యాల వెంకన్న, సూదనపు సారయ్య, మాచర్ల రఘు, విజేందర్, అభినయ్, వినోద్, తిలక్, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేటలో..

నర్సంపేట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్కకు పెట్టి గృహలక్ష్మి పథకం అంటూ ప్రజలను మోసం చేయాలని చూస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ విమర్శించారు. నర్సంపేట మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలువేరు రజనీభారతి, సాంబయ్య, సుదర్శన్, తండా చిన్న వెంకన్న, దేవేందర్, కుమార్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండలో..

గీసుకొండ: మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు గురువారం బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసురు విజయ్‌చందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ భృతి, రేషన్‌కార్డులు, దళిత బంధు, మూడు ఎకరాల భూమి, ఉద్యోగ అవకాశాలు తదితర విషయాల్లో పూర్తిగా విఫలమైందన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు జాన్ విక్రం, నాయకులు కొంగర రవికుమార్, ముల్క ప్రసాద్, ఆరకట్ల ప్రవీణ్, ములుగూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ: వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



చెన్నారావుపేట: ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు



నర్సంపేట రూరల్: తహసీల్దార్ కార్యాలయంలో..



దుగ్గొండిలో..



గీసుకొండలో..

ప్రజలను దగా చేస్తున్న ప్రభుత్వం

నర్సంపేట: రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్రూంల పేరుతో ప్రజలను దగా చేస్తుందని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహారావు అన్నారు. ఈ మేరకు డబుల్ బెడ్రూంల విషయంలో గురువారం మున్సిపల్ కార్యాలయం ముట్టడించి ధర్నా చేశారు. పోలీసులు ధర్నా చేస్తున్న వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మిస్తామని, అనంతరం రూ.5లక్షలు ఇస్తామని మాట మార్చి నేడు స్థలం ఉన్న వారికి రూ.3లక్షలు ఇస్తామని ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రజలను మోసం చేయడమే అన్నారు. ఇప్పటికైన అర్హులైన పేదలకు వారి అకౌంట్లో రూ.10లక్షలు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, మహిళా మోర్చా అధికార ప్రతినిధి చిలువేరు రజనిభారతి, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్, పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, కూనమల్ల పృధ్వీరాజ్, దుగ్యాల సమ్మయ్య, గుంటి వీరప్రకాశ్, విజయరాణి, మల్యాల సాంబమూర్తి, సామల ప్రవీణ్, మద్దపల్లి క్రాంతి, జూలూరి రాజేష్, విక్రం, భవాని, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నల్లబ్యాడ్జీలతో నిరసన



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నెక్కొండ: సమగ్ర శిక్ష రాష్ట్ర జేఏసీ పిలుపుతో ఈ నెల 16న చేపట్టిన స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఎస్‌పీడీ) కార్యాలయ ముట్టడిలో అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేశారని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల మండల జేఏసీ అధ్యక్షుడు పానకంటి అంజయ్య ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఎమ్మార్సీ భవనంలో భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ ప్రాతిపాదికన వివిధ శాఖల్లో పని చేస్తూ.. విద్యా కార్యక్రమాలు విజయవంతం చేశామన్నారు. కనీస వేతనాలు అందుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పసుల అశోక్, కార్యవర్గ సభ్యులు జాటోతు రమేష్, జ్యోతి, శ్రీనివాసాచారి, రమేష్, లావణ్య, సుమలత, దేవేందర్, వసంత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

● కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకట్రాంరెడ్డి

గీసుకొండ: బీఆర్‌ఎస్ పార్టీ అవినీతి, కుటుంబ పాలనకు చరమగీతం పాడటానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఊకల్ క్రాస్‌రోడ్డు సమీపంలో కాంగ్రెస్ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదల అభివృద్ధి, సంక్షేమం కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. స్థానిక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. రానున్న రోజులు కాంగ్రెస్‌వే అని, ప్రతీ కార్యకర్త, నాయకుడు ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. పేదలకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, కేఎంటీపీలో ఉద్యోగాలు, ఇళ్ల స్థలం, మొరం దందా, పంట నష్టం తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీసీసీ కోఆర్డినేటర్ బొమ్మనపెల్లి అశోక్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంబాడి రవీందర్, ఎంపీపీ బీమగాని సౌజన్య, జిల్లా నాయకులు చాడ కొమురారెడ్డి, సాయిలి ప్రభాకర్, దుపాకి సంతోష్, ఎలగొండ ప్రవీణ్, అప్పని కరుణాకర్, ఆకుల రుద్రప్రసాద్, ఎంపీటీసీ గోపాల్, వజ్ర రాజు పాల్గొన్నారు. తొలుత వరంగల్–నర్సంపేట రహదారిపై కార్యకర్తలు, నాయకులతో బైక్ ర్యాలీతో సమావేశానికి బయలుదేరి వచ్చారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న వెంకట్రాంరెడ్డి, నాయకులు

గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్

పర్వతగిరి: గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ నిలుస్తుందని మాజీ సీపీ, కాంగ్రెస్ నాయకుడు కేఆర్.నాగరాజు అన్నారు. ఈ మేరకు మండలంలోని మూడెత్తులతండా, చెరువు కొమ్ముతండా, పెద్దతండా, నల్లకుంట తండాల్లో గురువారం జరిగిన తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కేఆర్.నాగరాజు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, ఎంపీటీసీలు బొట్ల మహేంద్ర, సరోజనలచ్చనాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, నాయకులు కూసం రాంచందర్, పిన్నింటి సునీల్‌రావు, భాస్కర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: తీజ్ పండుగ వేడుకలు గిరిజనుల సాంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట శివారులోని ఈర్య తండాలో గురువారం తీజ్ వేడుకలను పురస్కరించుకొని మంచెపై నుంచి తీసిన గోధుమ నారు బుట్టలను యువతులకు అందించారు. అనంతరం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది

సమస్యలు పరిష్కరించాలి

నర్సంపేట రూరల్: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గురువారం నర్సంపేట ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు కొయ్యల మోహన్, ప్రభు, కిరణ్, సర్వేశ్, హరిచంద్ర, ప్రసాద్, వేణు, వినయ్‌చందు, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో..



రాస్తారోకో చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు

వర్ధన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షుడు ఇస్లావత్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమీర్, విక్రమ్, సురేష్, అజయ్, అరుణ్, సౌమ్య, మానస తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ యాది సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రణయ్‌దీప్

నర్సంపేట: ప్రజాయుద్ధ నౌక గద్దర్ యాది సభను ఈనెల 27వ తేదీన నిర్వహించనున్నట్లు గద్దర్ యాది సభ ఐక్య వేదిక కన్వీనర్ కుమారస్వామి, కో కన్వీనర్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో గురువారం గద్దర్ యాది సభ నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20న జరగాల్సిన గద్దర్ యాది సభను అనివార్య కారణాలతో ఈనెల 27వ తేదీన నిర్వహిస్తున్నామన్నారు. పట్టణంలోని సిటిజన్ ఫంక్షన్ హాలులో జరిగే యాది సభకు రాజకీయాలకతీతంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తప్పెట రమేష్, హన్మకొండ శ్రీధర్, అక్కపెల్లి రమేష్, మెరుగు శివకోటి, సదానందం, కుమారస్వామి, కంభంపాటి ప్రతాప్, గుంటి వీరప్రకాశ్, రఘుపతి, సాంబరాతి మల్లేషం, అందె రవి, గిరిగాని శ్రీనివాస్, జనగాం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా, గంజాయి జోలికెళ్లొద్దు



మాట్లాడుతున్న సీఐ పూల్యాల కిషన్

దుగ్గొండి: సమాజంలో గుట్కా, గుడుంబా, గంజాయి బానిసలుగా మారి అనేక మంది ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని ఇప్పటికైన వ్యసనాలు వీడాలని దుగ్గొండి సర్కిల్ సీఐ పూల్యాల కిషన్ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో పోలీస్ కళాజాగృతి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు బాల్య వివాహాలు, మానవ హక్కుల రవాణా, షీటీం, భరోసా, గంజాయి, మూఢనమ్మకాలు, రాజకీయ ఘర్షణలపై ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలంతా శాంతియుతంగా జీవనం సాగించాలన్నారు. పోలీసులు, ప్రజలు స్నేహభావంతో ఉండాలని ఎవరికి ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై జక్కుల పరమేష్, ఎంపీటీసీ సుమన్, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

విద్యుత్‌షాక్‌తో వ్యక్తికి గాయాలు



అంబులెన్స్‌లో ఆస్పత్రికి వెళ్తున్న క్షతగాత్రుడు

పర్వతగిరి: విద్యుత్‌షాక్‌తో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన పర్వతగిరి మండలకేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన జిల్లా యాకయ్య అనే వ్యక్తి విద్యుత్ మరమ్మతు చేస్తుండగా కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. లైన్‌మెన్ల నిర్లక్ష్యంతో ఎల్‌సీ ఇవ్వకపోవడంతో తనకు షాక్ కొట్టిందని బాధితుడు ఆరోపించారు. యాకయ్యకు న్యాయం చేయాలని స్థానికులు కోరారు. ఈ విషయమై విద్యుత్ ఏడీ చంద్రమౌళిని వివరణ కోరగా ఆపరేటర్ నిర్లక్ష్యంతో ఇలా జరిగిందన్నారు.

ఇల్లందలో రోడ్డు ప్రమాదం

వర్ధన్నపేట: జాతీయ రహదారి మూలమలుపు వద్ద కుక్క అడ్డురావడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లి యువకులకు గాయాలైన సంఘటన గురువారం మండలంలోని ఇల్లంద గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం తొర్రూరుకు చెందిన రాపాక చరణ్, కంకర్ల రాజేష్ వరంగల్ నుంచి తొర్రూరుకు బైక్‌పై వెళుతుండగా ఇల్లంద గ్రామ సమీపంలో వివేకానంద స్వామి విగ్రహం వద్ద మూలముపులో ఎదురుగా కుక్క అడ్డు రావడంతో దానిని తప్పించ బోయి రోడ్డు కిందకు దూసికెళ్లి కింద పడిపోయారు. దీంతో ఇద్దరికి గాయాలు కావడంతో వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు

ఖానాపురం: భూ తగాదా విషయంలో దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాధవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన యాకయ్య అదే గ్రామానికి చెందిన మొగిళికి భూతగాదా జరుగుతుంది. ఈ క్రమంలో బుధవారం తగాదా పడటంతో యాకయ్యపై మొగిళి దాడికి పాల్పడిన విషయం విదితమే. దీంతో బాధితుడి కుమారుడు మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై విజయ్‌కుమార్

రాయపర్తి: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై దేశిని విజయ్‌కుమార్ రౌడీషీటర్లకు గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, సత్ ప్రవర్తనను కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సదానందం, పోలీసులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నర్సంపేట: నర్సంపేట పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని పదో వార్డుకు చెందిన మానగాని స్వప్న, మానగాని కళ్యాణి, కుక్కల మల్లయ్య, శ్రీను ఇళ్లలోకి నీరు చేరడంతో తీవ్రంగా నష్టపోయారు. దీంతో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పదో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటం రవికుమార్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, కూరగాయలను అందించారు. అలాగే తుడుం లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి సంతాపం తెలిపారు. 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, చింతల సాంబరెడ్డి, ఓర్సు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట: మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన దొంతి రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఖానాపురంలో..

ఖానాపురం: మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన చందా అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ నాయకులు గురువారం పరామర్శించారు. ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, సర్పంచ్ భూస రమఅశోక్‌యాదవ్‌లు పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందించారు.

నర్సంపేట రూరల్: నర్సంపేట మండలంలోని ముత్తోజిపేట గ్రామానికి చెందిన గీసపాక సురేందర్ ఇటీవల రైలు కింద పడి మృతిచెందగా బహుజన ఐక్యవేదిక నాయకులు గురువారం పరామర్శించి రూ. 6వేల ఆర్థికసాయాన్ని అందించారు. ఐక్యవేదిక కన్వీనర్ గుండాల మదన్‌కుమార్, కోకన్వీనర్ డాక్టర్ జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండలో..

గీసుకొండ: మండల కేంద్రానికి చెందిన సానపెల్లి కట్టయ్య, ఎలీషా అనే నిరుపేద దంపతులు అనారోగ్యంతో బాధ పడుతుండటంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలకు ఇంటి గోడ కూలి ఇబ్బందులు పడుతున్నారు. గురువారం వారికి ‘ఉబుంటు’ టీం సభ్యులు రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. టీం ప్రతినిధి కర్ణకంటి రాంమూర్తి, రజిత, మేకల పుష్ప, రమ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రేపు వర్ధన్నపేటలో 5కే రన్

వర్ధన్నపేట: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రేపు (శనివారం) వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఓటరు చైతన్యం చేయడానికి ఉదయం 6 గంటలకు అంబేడ్కర్ సెంటర్ నుంచి 5 కే రన్ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

దుగ్గొండి: మండలంలోని మహ్మదాపురం గ్రామంలో అంతర్గత రోడ్లను సీసీ రోడ్ల నిర్మాణాలను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు.

మాదిగలను మోసం చేసింది కాంగ్రెస్సే

సంగెం: దేశంలో మాదిగలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మార్పీఎస్ యువసేన జిల్లా మాజీ అధ్యక్షుడు చాతాళ్ల రమేష్ అన్నారు. గురువారం సంగెం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నర్సంపేట: తిమ్మరాయినిపహాడ్ శివారులోని మున్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి సర్పంచ్ కొండవీటి పావని, ప్రదీప్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

వర్ధన్నపేట: గ్రామాల్లోని పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ అధికారులు కృషి చేయాలని ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు. వర్ధన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో పేరుకు పోయిన సమస్యలతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని గురువారం మండలంలోని సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులతో వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను అన్వేషించి పూర్తి చేయాల్సి ఉందన్నారు. నిధుల మంజూరీకి ఎమ్మెల్యే అరూరి రమేష్ దృష్టికి తీసుకెళ్లి నిధులు సమకూర్చుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా, నాయకులు గుజ్జ సంపత్‌రెడ్డి, గుజ్జ గోపాల్‌రావు, అన్నమనేని ఉమదేవి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.